క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ విజయ లక్ష్మి కాంగ్రెస్ పార్టీని వీడి భర్తతో కలిసి ఎమ్మెల్యే హన్మంత్ సింధే ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా హన్మంత్ సింధే మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు పార్టీలో చేరారని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన రూ.5 లక్షల చెక్కును విజయలక్ష్మి భర్త భాస్కర్ రెడ్డికి అందజేశారు. సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, సర్పంచ్ తిర్మల్ రెడ్డి పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ పర్యటన

భిక్కనూరు: అంతంపల్లి, సిద్దరామేశ్వరనగర్, లక్ష్మీదేవునిపల్లి గ్రామాలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అటవీశాఖాధికారి శ్రీనివాస్, డీఎస్పీ ప్రకాశ్‌లు పర్యటించారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పండ్ల తోటలను పెంచాలని సూచించారు. ఎంపీవో ప్రవీణ్ కుమార్, సర్పంచ్‌లు మధుమోహన్‌రెడ్డి, జనగామ శ్రీనివాస్, సుమలత, పంచాయతీ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): తాండూర్‌లో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి గురువారం సర్పంచ్ గంగామణి, స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. రూ.20 లక్షల నిధులతో గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని నిర్మిస్తున్నట్లు వారు చెప్పారు. తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ఉపసర్పంచ్ అంజయ్య, హెల్త్ సూపర్‌వైజర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్త పరీక్షలపై అవగాహన

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలపై అవగాహన కల్పించారు. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు తోటి విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలను నిర్వహించారు. రక్తపోటు, బ్లడ్ టెస్ట్‌ల రకాలపై వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ గురువేందర్‌రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎం వీరభద్రప్ప, సైన్స్ టీచర్ వనిత, డైరెక్టర్లు రవిరెడ్డి, రాజేశ్, శ్రీనివాస్, ప్రభు తదితరులున్నారు.

క్యాన్సర్ బాధితులకు చేయూత

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పద్మపాణి సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా క్యాన్సర్‌తో బాధపడుతున్న పిల్లలకు రక్షణ పథకం ప్రారంభించినట్టు సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావుతో తమ సేవా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరింపజేసినట్టు సంస్థ అధ్యక్షుడు తెలిపారు. క్యాన్సర్‌తో పోరాటం చేసే పిల్లలకు తమ సంస్థ ద్వారా సమగ్ర వైద్య చికిత్స రెఫరల్ సేవలు, రవాణ, వసతి సౌకర్యాలు అందించడం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తామన్నారు. పద్మపాణి సంస్థ ప్రోగ్రాం మేనేజర్ అరుణిమ, సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు స్వీకరించండి

దోమకొండ: రైతుల నుంచి పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు స్వీకరించాలని ఎంపీడీవో చిన్నారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాలో రోడ్లు, మురికి కాలువలు శుభ్రం చేయించాలన్నారు. ఎంపీవో తిరుపతిరెడ్డి, కార్యదర్శులున్నారు.

'అల్పాహారం అందజేస్తాం'

కామారెడ్డి రూరల్: జిల్లాలోని శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఫౌండర్ శ్రీ సద్గురు మధుసూదన్ సాయి పుట్టిన రోజును పురస్కరించుకుని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ, పిల్లలకు మిల్లెట్ చిక్కీ పంపిణీ చేయనున్నట్లు ఆ ట్రస్టు జిల్లా అబ్జర్వర్ సేనాపతి తెలిపారు. జిల్లాలోని 88 వేల విద్యార్థులకు జూలై 1 నుంచి రాగి జావ ఉదయపు పోషణ, ఆహార పానీయం పంపిణీ చేస్తామన్నారు.

'ప్రజల పక్షాన పోరాటం చేస్తాం'

బాన్సువాడ: ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ అన్నారు. గురువారం బాన్సువాడలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటూ కావాలనే బీఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అవినీతికి ఎవరూ పాల్పడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలేక్, తదితరులున్నారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీ



భిక్కనూరు గురుకుల పాఠశాలలో..



బొల్లారంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఆర్డీవో రాథోడ్ రమేష్



చీనూర్‌లో .. సర్పంచ్ సౌందర్య



మాచారెడ్డిలో.. వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా గురువారం పాఠశాలల్లో నులిపురుగు నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను పీహెచ్‌సీల ఆధ్వర్యంలో వైద్యారోగ్య సిబ్బంది పంపిణీ చేశారు. 1 నుంచి 19 ఏళ్ల వయస్సు వారికి పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలని సూచించారు. తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. భోజనం చేసిన తర్వాత కూడా శుభ్రం చేసుకోవాలన్నారు. చిన్నారులలో నట్టల నివారణకు ప్రభుత్వం ప్రతి యేటా అల్బెండోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కచ్చితంగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు.



దోమకొండ పాఠశాలలో..



మాచాపూర్‌లో ..



ఇబ్రహీంపేట్‌లో .. సర్పంచ్ నారాయణరెడ్డి



లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో..



సదాశివనగర్‌లో



దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సురేందర్

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): రైతుల బాంధవుడు సీఎం కేసీఆర్ అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో అంబేడ్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీచౌక్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల మేలును దృష్టిలో ఉంచుకుని పంట రుణమాఫీని చేస్తున్నారని అన్నారు. రైతుబీమా, రైతు బంధు, ఉచిత విద్యుత్ పథకాలను కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందిస్తున్నారన్నారు. జెడ్పీటీసీలు ఉషాగౌడ్, మనోహర్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఎంపీపీలు మాధవి, మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్లు కపిల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

రాజంపేట నూతన ఎస్సైగా సంపత్

రాజంపేట: రాజంపేట నూతన ఎస్సైగా సంపత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు సిద్దిపేట 3 టౌన్ ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై రాజంపేటకు రాగా.. ఇది వరకు రాజంపేట ఎస్సైగా విధులు నిర్వహించిన గుండెల రాజు దేవుని పల్లి ఎస్సైగా బదిలీ అయ్యారు.

విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని డీఈవో రాజు అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను ఆయన గురువారం పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని బలోపేతం చేయటానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. సెక్టోరియల్ అధికారి రమణ, ఎంఈవో రామస్వామి, కోర్సు ఇన్‌చార్జి సంగారెడ్డి, కోర్సుడైరెక్టర్ రమేష్, స్థానిక పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయిలో మాట్లాడుతున్న డీఈవో రాజు

పెంచిన వేతనాలు విడుదల చేయాలి

కామారెడ్డి టౌన్: మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ, మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం డీఈవో రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు రాజనర్సు మాట్లాడారు. జులై నుంచి పెరిగిన వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. మధ్యాహ్న భోజన సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశం, తదితరులున్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): విద్యార్థుల్లో కనీస అభ్యాసన పెంపొందించేందుకు ఉపాధ్యాయులందరూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారిణి ఉమారాణి సూచించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి)పై నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్ పేట్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండవరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎంఈవో వెంకటేశం, మండల నోడల్ అధికారి రఘురాజ్, హైస్కూల్ హెచ్ఎం కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి ఉమారాణి

కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురుషోత్తమ అధిక మాసంలో భాగంగా అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహిళలు అధిక మాసం వాయినాలను అందించారు.

టీకాలతో వ్యాధి నిరోధక శక్తి



భిక్కనూరు మండలం కాచాపూర్‌లో..



రాజుల్లాలో టీకాలు వేస్తున్న బిచ్కుంద ఎంపీపీ



తిమ్మారెడ్డి గ్రామంలో.. సర్పంచ్ అబ్దుల్ అలీ

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో గురువారం పలు చోట్ల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం కొనసాగుతుంది. పలు గ్రామాల్లో పశువులకు ప్రజాప్రతినిధులు, పశువైద్యాధికారులు టీకాలు వేసి శిబిరాలను ప్రారంభించారు. పశు వైద్యాధికారులు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండడానికి ముందు జాగ్రత్తగా రైతులు టీకాలు వేయించాలని సూచించారు. టీకాలు వేసుకుంటే వ్యాధులు రాకుండా జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంట రుణమాఫీ హర్షణీయం



సదాశివనగర్‌లో..

పంట రుణాలు మాఫీ చేస్తామని తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో గురువారం బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి సంబురాలు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టపాకాయలు కాల్చి తమ సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు రూ.19 వేల కోట్లు రుణమాఫీ చేయడమంటే ఆశామాషి కాదని, అది ఒక్క సీఎం కేసీఆర్‌కు సాధ్యమవుతుందని బీఆర్ఎస్ నేతలు అన్నారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నాగిరెడ్డిపేటలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహమ్మద్‌నగర్‌లో..



బాన్సువాడ సహకార సంఘంలో..



పెద్దకొడప్‌గల్ గాంధీ చౌరస్తాలో..



దోమకొండలో..

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలి

రాజంపేట: గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి సాయిబాబా, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, నీటి శుభ్రత, రోజువారీ ఫాగింగ్, కంపోస్టు షెడ్‌లలో తడి పొడి చెత్తలను వేరు చేసి ఎరువుల తయారీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఎంపీవో రఘురాం పాల్గొన్నారు.

పీఆర్‌సీ ప్రకటించాలని డిమాండ్

కామారెడ్డి అర్బన్: పీఆర్‌సీ ప్రకటించాలని, అంత వరకు ఐఆర్ ఇవ్వాలని, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమోహన్ డిమాండ్ చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ ఉస్మానియా వైద్య కళాశాల ఆడిటోరియంలో ఉద్యోగుల సమస్యల పరిష్కార సభను నిర్వహించగా తాము హాజరై సమస్యలను తెలియజేసినట్టు తెలిపారు.

సమాచారం..

7న మండల సర్వసభ్య సమావేశం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 7న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కొండ లక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల కల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

5 లోపు దరఖాస్తు చేసుకోండి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని రైతులు రైతు బీమా కోసం ఈనెల 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ రత్న తెలిపారు. నూతన పట్టా పాసు పుస్తకాలు పొందిన రైతులు వారి పట్టా పాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతాల జిరాక్సు పత్రాలను ఏఈవోలకు అందించాలన్నారు.

వైద్యశాఖలో అవినీతిపై విచారణ జరపాలి

కామారెడ్డి టౌన్: జిల్లా వైద్యారోగ్య శాఖలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కామారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు, జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు, ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్, స్కానింగ్ సెంటర్ల అనుమతులు, రెన్యువల్ రిజిస్ట్రేషన్‌ల కోసం రూ.లక్షల్లో అక్రమంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. తమ వద్ద ఆధారాలు సైతం ఉన్నాయన్నారు. నేతలు ఐరేని సందీప్, గుడుగుల శ్రీనివాస్, మక్సూద్ అహ్మద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య సిబ్బంది అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కండ్ల కలక రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.

మున్సిపల్ పరిధిలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మున్సిపల్ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు.

దోమల నివారణ చర్యలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): యాచారంలో గురువారం దోమల మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లత రమేశ్ మాట్లాడుతూ.. గ్రామంలో దోమల బెడదను నివారించడానికి అన్ని వీధుల్లో మందు పిచికారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

దున్నపోతుకు వినతిపత్రం

మద్నూర్/భిక్కనూరు/సదాశివనగర్ : మద్నూర్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్ల గురించి పట్టించుకోకపోవడంతో గురువారం దున్నపోతుకు వినతి పత్రం అందజేసి తమ నిరసనను తెలియజేశారు. అలాగే భిక్కనూరులో బతుకమ్మ ఆడుతూ నిరసన ప్రదర్శన చేశారు. అలాగే సదాశివనగర్‌తో పాటు పలు మండలాల్లో పారిశుధ్య కార్మికులు సమ్మెను కొనసాగించారు. సమస్యలు తీర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



దున్నపోతుకు వినతి పత్రం అందిస్తున్న కార్మికులు

సంక్షిప్తం

స.హ చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు(స.హ) చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని స.హ. చట్టం పరిరక్షణ సమితి సభ్యులు గురువారం ఆర్డీవో రాథోడ్ రమేష్‌కు వినతిపత్రం అందించారు. బోర్డులను ఏర్పాటు చేసేలా అధికారులకు సూచించాలని వారు విన్నవించారు. కార్యక్రమంలో ఇంతియాజ్, రాజు, లింగమయ్య, నవీన్, ముజీబ్ తదితరులున్నారు.

రాగి జావ పంపిణీ

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని ఎస్సీవాడ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా రాగి జావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు.కల్లాలి సర్పంచ్ సంజీవ్, హెచ్ఎం రచ్చ శివకాంత్ పాల్గొన్నారు.

జీపీ రికార్డుల ఆడిట్

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలోని అంజని గ్రామ పంచాయతీ రికార్డులను గురువారం ఆడిట్ చేశారు. జమ ఖర్చులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యదర్శి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డీసీసీబీ ఉద్యోగులకు సన్మానం

రాజంపేట: రాజంపేట డీసీసీబీలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న అసిస్టెంటు మేనేజర్ శైలజ, క్యాషియర్ యమునలను గురువారం రాజంపేట, ఆర్గొండ సొసైటీల సిబ్బంది ఆధ్వర్యంలో వారిని సన్మానించి వీడ్కోలు పలికారు. ఆర్గొండ సొసైటీ చైర్మన్ కంది శివరాములు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు..

బాన్సువాడ రూరల్: బదిలీపై వెళ్తున్న బాన్సువాడ తహసీల్దార్ గంగాధర్ కాంబ్లెను గురువారం బాన్సువాడ గ్రామీణ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. నాయకులు సంగ్రాంనాయక్, పిట్ల శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ళ దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో పోస్ట్‌మ్యాన్..

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండల కేంద్రంలో 40 సంవత్సరాలుగా పోస్టుమ్యాన్‌గా విధులు నిర్వహించిన మహ్మద్ గౌసొద్దీన్ సేవలు మరువలేనివని తపాల శాఖ అధికారి అంబర్‌సింగ్ అన్నారు. గురువారం పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనను సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

భిక్షాటన చేస్తూ పార్ట్‌టైం స్వీపర్ల నిరసన

కామారెడ్డి రూరల్: పార్ట్ టైం స్వీపర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 39వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పార్ట్‌టైం స్వీపర్లు కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం, జిల్లా కేంద్రంలోని పలు కేంద్రాలలో భిక్షాటన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. స్వీపర్లు బాలయ్య, అశోక్, మునీరోద్దిన్, శంకర్, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

101వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ కాచాపూర్‌లో వీడీసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు నిర్వహిస్తున్నారు. గురువారం నాటికి దీక్షలు 101 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వీడీసీ అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి మాట్లాడారు.